# అప్రోచ్ నిర్మాణ పనులు పూర్తి





3




సోమవారం । 28 । జూలై । 2025 పేజీలు 4

# పోచారం ప్రాజెక్ట్ నీటి మట్టం 16 అడుగులు

## సామర్థ్యం 21 అడుగులు

నాగిరెడ్డిపేట్,జులై27(ప్రజాజ్యోతి): పోచారం ప్రాజెక్ట్ నీటిమట్టం 16 అడుగులకు చేరింది.ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు లింగంపేట్,గుండారం వాగుల ద్వారా 1800 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్ట్ లోకి వచ్చి చేరుతుందని దింతో ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 21 అడుగులకు గాను ఆదివారం సాయంత్రం వరకు 16 అడుగులకు ప్రాజెక్ట్ నీటిమట్టం చేరింది.దింతో 1.820 టీఎంసీ లకు గాను 1.110 టీఎంసీల నీరు ప్రాజెక్ట్ లో నిల్వ ఉందని డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

- కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు
- అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరు



2



## స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

**- కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు - అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరు**

కామారెడ్డి ప్రతినిధి జూలై 27. (ప్రజాజ్యోతి) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో కళాభారతి లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో. షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ సంరక్షనే బహుజనుల పంతం. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి అహంకారాన్ని రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా అడ్డుకున్నాం. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకు రావాలనుకుంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయి. కంచె ఐలయ్య లాంటి మేధావులు ఈరోజు బయటకు వచ్చి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు కోరుకుంటున్నారు. దేశంలోనే మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో నే 42% రిజర్వేషన్ అమలు మొదలు పెడుతున్నాం. స్థానిక ఎన్నికల్లో మనమందరం ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి సత్తా చాటండి. బహుజనులందరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్న బహుజన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పెరియర్ రామస్వామి లాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగిద్దాం. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులు రిజర్వేషన్లు నేడు ప్రమాదంలోకి నెట్టబడుతున్నాయి మన హక్కుల కోసం నిలబడి కొట్లాడవలిసిన అవసరం ఎంతైనా ఉంది. విద్య రాజకీయ సాంఘిక ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు బీసీ ఎస్టి ఎస్సి మైనార్టీల మైన మనమందరం ఒక్కటై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.




## వర్షాలకు దెబ్బతిన్న పెంకుటిల్లు

గాంధారి జులై 27(ప్రజాజ్యోతి) గాంధారి మండలం, నేరల్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండాలో నివసిస్తున్న మలోత్ మోహన్ అనే వ్యక్తికి చెందిన పెంకుటిల్లు భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇంటి పైకప్పు నుండి నీరు ఇంట్లోకి చేరడంతో నిత్యావసర సరుకులు పూర్తిగా తడిసిపోయాయి. దీంతో మోహన్ కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న,సమాచారం అందుకున్న వెంటనే, ఏఐబీఎస్ గాంధారి మండల అధ్యక్షులు బొట్టు మోతీరామ్ నాయక్ బాధితుడి ఇంటిని సందర్శించారు. కుటుంబ పరిస్థితిని స్వయంగా చూసి, వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు.ఈ విషయాన్ని బొట్టు మోతీరామ్ నాయక్ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే మోహన్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 28 బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున వాసవి క్లబ్ ఆవరణలో "ఉచిత నేత్ర పరీక్ష శిబిరము" నందు సిద్దిపేట చెందిన కృష్ణ సాయి ఐ హాస్పిటల్ మరియు సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో బిబిపేట గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి మరియు డాక్టర్ శ్రీ పెద్ది శ్రీపతి గారి ఆధ్వర్యంలో 162 మందికి కంటి పరీక్షలు జరిపి 35 మంది శస్త్ర చికిత్సకు అవసరమని తెలిపినారు శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితముగా సిద్దిపేట లో గల కృష్ణ సాయి హాస్పిటల్ నందు చేయుదురు.నేటి ఉచిత కంటి చికిత్స శిబిరంలో పేషెంట్లు ఎక్కువ వచ్చినందున 185 మందికి పరీక్షలు జరిపి 54 మంది శస్త్ర చికిత్సలకు గాను అర్హులుగా తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణుడు గడిల విజయకుమార్ మరియు కిరణ్ కుమార్ మురికి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి గారికి మరియు డాక్టర్ శ్రీపతి గారికి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సెంటర్ ఫర్ సైట్ నిర్వాహకులు హరీష్ మరియు వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వ ప్రసాద్, అంతర్జాతీయ కోఆర్డినేటర్ భాశెట్టి నాగేశ్వర్, నిలబైరయ్య, గాంధారి సిద్ధరాములు, పెద్ది నాగేశ్వర్, హరి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

సదాశివనగర్ జూలై 27 (ప్రజాజ్యోతి) భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డిలో ఆర్టిఐ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సభ్యులు నితిన్ గౌడ్, అలీముద్దీన్, షకీల్, శ్రీనివాస్, బల్లిపల్లి రాములు, రంగమోహన్, ఆంజనేయులు, సంజీవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరం

రాజంపేట జూలై 27 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని రాజంపేట మల్టీస్పెషాలిటీ హాస్పిటల్లో ఆదివారం ఉదయం ప్రత్యేక సంతాన సాఫల్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ప్రముఖ ఇవిఏ ఐవిఎఫ్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించగా, రాజంపేట ప్రాంతానికి చెందిన పిల్లలు లేని దంపతులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసూతి, గర్భాశయ, సంతాన నిపుణురాలు డాక్టర్ అపర్ణా రెడ్డి ప్రత్యేకంగా హాజరై, మొత్తం 22 మంది దంపతులకు ఉచిత వైద్య సలహాలు అందించారు. సంతానంలో సమస్యలు ఎదుర్కొంటున్న వారికి శారీరక పరిస్థితులు, ఆరోగ్య అంశాలు పరిశీలించి, అవసరమైన చికిత్సలు, ప్రాథమిక పరీక్షలు, భవిష్యత్ చికిత్సల మార్గదర్శకాలను వివరించారు. ఈ శిబిరం వల్ల తగిన వైద్య సహాయంతో అనేక కుటుంబాల్లో సంతాన ఆశ నెరవేరే అవకాశం ఉందని హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలు, వైద్య సేవలు అవసరమైన వారు ముందుగా హాస్పిటల్‌ను సంప్రదించాలని సూచించారు.



## సిసి రోడ్డు లేక అవస్థలు

**నేరల్ తండా వాసులకు తప్పని తిప్పలు**



గాంధారి జులై 27(ప్రజాజ్యోతి) గాంధారి మండలం లోని నేరల్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ఉన్న ఒక కాలనీవాసులు సీసీ రోడ్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలోకి వెళ్ళాలన్నా, బయటకు రావాలన్నా ప్రజలు జంకుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ కాలనీ దారుణంగా మారుతోంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వర్షం పడినప్పుడు కాలనీ పూర్తిగా బురదమయంగా మారిపోతుంది. దీంతో రాకపోకలు నానా అవస్థలు పడుతున్నాయి. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లాలన్నా, తిరిగి ఇంటికి రావాలన్నా బురదలో నడవాల్సి వస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## గిట్టుబాటు ధర కల్పించండి

భిక్కనూరు జులై 27 (ప్రజా జ్యోతి) మండలంలోని ఇస్సన్నపల్లి, భాగిర్తిపల్లి గ్రామాల్లోని రైతులు వరీ మొక్కజొన్న పత్తి సోయా మొదలైన పంటలు వేశారు వీటి పెట్టుబడికి కేంద్రం నుంచి పీఎం కిసాన్ యోజన, రాష్ట్రం నుండి రైతు భరోసా రూపంలో రైతులకు డబ్బులు వచ్చినప్పటికీ, పెరిగిన ఎరువుల ధరలు క్రిమిసంహారక మందులు, పెట్టుబడి ఖర్చులు ఎక్కువ అవ్వడం వల్ల వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా బ్రతుకుతున్న గ్రామీణ రైతులు అప్పుల కొలిమిలో చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇలాంటి పరిణామాలు జరగకుండా ఉండాలంటే..వారు వేసే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కనీస మద్దతు ధర వరికి క్వింటాలకు 4000/- మొక్కజొన్న క్వింటాలకు 3500/- చొప్పున గిట్టుబాటు ధర ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి మరియు పెద్దమల్లారెడ్డి సొసైటీ మాజీ డైరెక్టర్ మల్లేష్ మరియు ఇరు గ్రామాల రైతులు తెలిపారు.వారి సమస్యను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో ధర్నాలు, రాస్తారోకోలు ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడికి యత్నిస్తామని హెచ్చరించారు.



## వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించాలి

భిక్కనూరు జులై 27 (ప్రజా జ్యోతి) ఆదివారం నిర్మల్ లో జరిగిన బిజెపి మండల అధ్యక్షులు శిక్షణ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని బిక్కనూరు మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ కలిశారు .మండలంలోని పలు సమస్యలు మరియు కార్యక్రమాల గురించి ఎమ్మెల్యేకు వివరించానని తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి విజయం దిశగా కొనసాగాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సూచించారని తెలిపారు.



# అప్రోచ్ నిర్మాణ పనులు పూర్తి

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



రామారెడ్డి జూలై 27 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు శనివారం నీటి ప్రవాహం ప్రమాదకరంగా పెరగడంతో రహదారి శాఖ ఆర్ అండ్ బి అధికారులు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదే క్రమంలో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గంగమ్మ వాగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నూతనంగా నిర్మించిన వంతెనకు వెంటనే అప్రోచ్ రోడ్లు నిర్మించాలంటూ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం వేగంగా స్పందించి అప్రోచ్ నిర్మాణం పూర్తి చేసింది. ఇక,ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చాలా కృషి చేయడం జరిగిందని, ఎప్పటికప్పుడు బ్రిడ్జి నిర్మాణ పనుల కు సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసారు. ప్రస్తుతం వాహనాలు కొత్త వంతెన మీదుగా సురక్షితంగా సాగుతున్నాయి.ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధుల చొరవతో తక్షణ స్పందన సాధ్యమవడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## బహుజన అలాయ్ బలయ్ సభకు అంబేద్కర్ సంఘం నాయకులు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 27. ఆదివారం కామారెడ్డి కళాభారతిలో నిర్వహిస్తున్నటువంటి రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలైబలై సభ కోసం బోర్లం గ్రామం నుంచి అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు బోర్ల అంబేద్కర్ సంఘం నాయకులు జగ్గా ఆనంద్ డి రాజ్ కుమార్ మాల సంఘం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు మాల మహానాడు పోతురాజు సాయిలు గుజ్జరీ గంగారం మన్నె సురేష్ కుమ్మరి గంగారం బేగరి సాయిలు, మోచి గంగారం గౌరీ శ్రీహరితదితరులు తరలి వెళ్లారు.

## కామారెడ్డి జిల్లా ఆటో జేఏసీ అధ్యక్షుడిగా ఉమర్ ఖాన్...

**- ఆటో జేఏసీ యూనియన్ బలోపేతం కోసమే నియామకం**

**- రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు**



కామారెడ్డి ప్రతినిధి జులై 27. (ప్రజాజ్యోతి) కామారెడ్డిలో ఆటో జేఏసీ యూనియన్ బలోపేతం చేసేందుకు జిల్లా కమిటీని మార్చడం జరుగుతుందని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలానికి చెందిన ఉమర్ ఖాన్ ను తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ నుండి కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ఆదేశాలు జారీ చేశారని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన సమావేశంలో సమావేశంలో ఇట్టి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే కామారెడ్డి జిల్లాకు పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తాం అన్నారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా పూర్తి కమిటీల నిర్మాణాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు ఆటో డ్రైవర్లను సిద్ధం చేయాలని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉండాలని నియామక ఉత్తర్వులో నాయకులు ఉమర్ ఖాన్ ను ఆదేశించినట్లు సాయిలు తెలిపారు.



## రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ఎల్లారెడ్డి బంజారా సంఘం నాయకులు

ఎల్లారెడ్డి జూలై - 27 (ప్రజా జ్యోతి ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆదివారం ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు కోలా రాములుతో పాటు కమిటీ సభ్యులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావట్ రాములు నాయక్ ను ఎల్లారెడ్డి బంజారా సంఘం నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలలతో సన్మానించారు. బంజారా జాతి అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతి భావాలను పెంపొందించి ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్ నాయక్, నాయకులు మున్య నాయక్, బంజారా యూత్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండండి

కామారెడ్డి ప్రతినిధి జూలై 27. (ప్రజాజ్యోతి) జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి కార్యదర్శి ఆదేశాల మేరకు బెండి విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్‌గా "మత్తుపదార్థాల నుండి దూరంగా ఉండండి" అనే సందేశంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పోస్టర్లు అతికించి, పామ్ప్లెట్‌లు పంపిణీ చేశారు. అధికారులు, సిబ్బందిని కలిసి మత్తుపదార్థాల దుష్పరిణామాలపై చైతన్యం కలిగించారు. ఈ సందేశ పతాకాలను టౌన్ ఇన్‌స్పెక్టర్ నరహరి, పోలీస్ సిబ్బంది సమక్షంలో విడుదల చేశారు. అంతేగాక, చౌరస్తాలో ట్రాఫిక్ ఎస్ఐ మరియు కానిస్టేబుళ్లతో పాటు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విజయ్ కుమార్, మాట్లాడుతూ %-% "జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నాకు పారా లీగల్ వాలంటీర్‌గా సేవలందించే అవకాశం కల్పించినందుకు ఎంతో కృతజ్ఞతతో ఉన్నాను. సమాజానికి మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై చైతన్యం కలిగించేందుకు నేను సహాయపడతాను" అని పేర్కొన్నారు.






## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో ఆందోళన

రాజంపేట జూలై 27 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలో గత ఆరు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో పంటల సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడినప్పటికీ, మరోవైపు సీజనల్ వ్యాధుల ముప్పు ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. వర్షాల కారణంగా నీటి నిల్వలు పెరిగిపోవడంతో దోమలు బాగా పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డెంగ్యూ వ్యాధి ఏయిడిస్ ఈజిప్టై అనే పగటి దోమ ద్వారా వ్యాపిస్తుందని, దీనిని టైగర్ మస్కిటోగా పిలుస్తారని వైద్యులు వివరించారు. డెంగ్యూకు తొలిచిన్న లక్షణాలుగా జలుబు, జ్వరం, శరీర నొప్పులు కనిపిస్తాయని, ఇలాంటి లక్షణాలు వస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. వ్యాధుల నివారణలో భాగంగా గ్రామ పంచాయతీలు, ఐకెపి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇంటి పరిసరాల్లో నిల్వ నీటిని తొలగించడం, మురికి నీరు నిల్వ కాకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అధికారులు సూచిస్తున్నారు. దోమల నివారణకు ఆయిల్ బంతులు వేయడం, పాత టైర్లు, డ్రమ్ములు, కూలర్లు, పూల కుండీల్లో నిల్వ నీటిని తొలగించడం, ట్యాంకులకు మూతలు వేసి ఉంచడం, ప్రతి వారంలో ఒకరోజు డ్రై డేగా పాటించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. వైరల్ ఫీవర్, దగ్గు, జలుబు లాంటి లక్షణాలు పిల్లలు, వృద్ధుల్లో ఎక్కువగా కనిపించే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తెలిపారు. చిన్న అనారోగ్యాన్ని తేలికగా తీసుకోకుండా వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 27 2000 సంవత్సరం బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. 25 సంవత్సరాల తర్వాత సమావేశం.. బిబిపేట్ మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ రోజు 2000 సంవత్సరంలో 10 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా 25 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో కాశీనాథ్ శర్మ,మాధవరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,విజయ్ కుమార్,సుతారి అంజయ్య,తుమ్మ రామచంద్రం, ఎదుల్ల ఇంద్రసేనారెడ్డి,కిష్టరెడ్డి, ఆనందరావు,విశ్వమోహన్,ఎల్లము,రమేష్ శర్మ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే ఉపాధ్యాయులకు ఎనలేని ఆనందం కలుగుతుందని,కష్టాలకు కృంగిపోకూడదని జీవిత లక్ష్యాన్ని చేరుకునేంతవరకు విశ్రమించకూడదని పూర్వ విద్యార్థులకు సూచించారు.సమాజ శ్రేయస్సుకు సాధ్యమైనంత వరకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు.పూర్వ విద్యార్థులు వారు 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో పొందిన అనుభవాలను పంచుకుని ఆనందంతో గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది..

## వైద్య శిబిరం...



దోమకొండ జూలై 27.(ప్రజా జ్యోతి) దోమకొండ మండల కేంద్రంలోని గడికోట గ్రామ అభివృద్ధి అప్పులో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. దోమకొండలో ఉన్న వృద్ధులకు సుమారు 100 మందికి పైగా వృద్ధులు, షుగర్, బిపి ఇతర రోగాల బారిన పాడిన రోగులకు శిబిరం నిర్వహించి వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ట్రస్ట్ ప్రతినిధి బాబ్జి, నేతుల గణేష్ యాదవ్, మద్ద నవీన్, కల్పన, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.

## ఫేక్ నెంబర్ ప్లేట్ కలిగిన ద్విచక్ర వాహనదారుడిపై కేసు నమోదు

కామారెడ్డి ప్రతినిధి జూలై 27. (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా వినాయక నగర్ కు చెందిన చెరువుపల్లి రాహుల్ రాజ్ అనే వ్యక్తి తన యొక్క స్కూటీ యమహా ఫ్యాసినో టిఎస్ 07 హెచ్ డబ్ల్యు 2458 ను నిజాంబాద్ లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కామారెడ్డికి చెందిన ఒక వ్యక్తి స్కూటీని కొనుగోలు చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిజాంబాద్ కు చెందిన రాహుల్ రాజ్ కు సంబంధించినటువంటి నెంబర్ ప్లేటును ఇతని యొక్క స్కూటీ కి పెట్టి పోలీసు వారి నుంచి చలానాలు మరియు ఏదైనా నేరం చేసినట్లయితే దొరకకుండా తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్ ను మార్చి కామారెడ్డి పట్టణంలో తిరుగుతుండగా పోలీసు వారు అతడిని అదుపులోనికి తీసుకున్నారు. విచారణ అనంతరం తదుపరి వివరాలు వెల్లడించనున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసులను తప్పుదోవ పట్టించాలని ఎవరైనా తమ వాహనానికి సంబంధించినటువంటి నెంబర్ ప్లేట్ కాకుండా ఇతరుల యొక్క నెంబర్ ప్లేట్లను పెట్టుకుని తిరిగినా లేదా నెంబర్ ప్లేటును లేకుండా చేసి వాహనాలు నడిపిన, నెంబర్ ప్లేటులను సగం విరగ్గొట్టి వాహనాలు నడిపిన, నెంబర్లు కనిపించకుండా నెంబర్ ప్లేట్ పెట్టుకొని తిరిగిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## ఏఐబిఎస్ఎస్ జాతీయ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

కామారెడ్డి ప్రతినిధి జూలై 27 (ప్రజాజ్యోతి) ఆదివారం నిజామాబాద్ బంజారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బయలుదేరిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏఐబిఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు ఉమేష్ జదవ్, రాష్ట్ర అధ్యక్షులు సభావాత్ రాములు నాయక్, లను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏఐబిఎస్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ శ్రీనివాస్ నాయక్ ల ఆధ్వర్యంలో కామారెడ్డి ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో, ఘన స్వాగతం పలకడం జరిగింది. ఏఐబిఎస్-ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదుపరి జాతీయ రాష్ట్ర అధ్యక్షులతో కలిసి ఏఐబిఎస్ఎస్ కార్యకర్తలు నిజామాబాద్ బంజారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షులు దేవు నాయక్, డివిజన్ అధ్యక్షులు సదర్ నాయక్, ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు శర్వాన్ నాయక్, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు బన్సీ నాయక్, జుక్కల్ డివిజన్ అధ్యక్షులు నాందేవ్ నాయక్, అలాగే అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు..

### జానకి బాయ్ చెరువు పరిశీలన

(ఇందల్వాయి, ప్రజా జ్యోతి) సిర్నాపల్లి జానకి బాయ్ చెరువును తహసీల్దార్ వెంకట్రావు పరిశీలించారు. ఆదివారం ఎస్సై సందీప్‌తో కలిసి ఆయన సందర్శించారు.అనంతరం వారితోపాటు విడిసి చైర్మన్ మాట్లాడారు. సందర్శకులు తాకిడి నేపథ్యంలో రక్షణ చర్యలు చేపడతామన్నారు. సందర్శకులు వర్షాలు తగు ముఖం పట్టిన తర్వాత, రోడ్డు మార్గం మెరుగుపడిన రావాలని సూచించారు. శనివారం రాత్రి ముగ్గురు యువకులు వరదలు చిక్కుకున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో వారు విజిట్ చేశారు. ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్ చరణ్ చెక్ పవర్ సాయిలు కిషన్ బాలు గ్రామ పెద్దలు విడిసి సభ్యులు పాల్గొన్నారు.



# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై అరుణ్ కుమార్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 27 పెద్ద కొడపగల్ మండలములో ఎడతెర్పు లేకుండా వర్షాల కారణంగా ప్రజలు అప్రమతంగా ఉండాలని ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. అనంతరము ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, రైతులు పంట పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తు%శీ%దున విద్యుత్ స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని అన్నారు. భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉందని, వాటి వద్దకి ఎవరు వెళ్ల వద్దన్నారు.వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు నది దగ్గరకు వెళ్ళి సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి



రెంజల్,జూలై 27 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల బాలికల భావితరాలకు బంగారు భవిష్యత్తు నిచ్చేదే ఉపాధ్యాయ వృత్తి అని, ఈ వృత్తి ఎంతో విలువైందని సమాజంలో గౌరవ గల పవిత్రమైన వృత్తి అని పిఆర్టియు (టి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ఎమ్మెల్సీ వంగ మహేందర్ రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్ర సమీపంలోని సరాయు ఫంక్షన్ హాల్లో ఆదివారం రెంజల్, సాలూర, ఎడపల్లి బోధన్, బోధన్ రూరల్, మండలాల పిఆర్టియు (టిఎస్) ఆధ్వర్యంలో ఇశ్రేపు శంకర్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ...ఉద్యోగ విరమణ పొందిన ఇశ్రేపు శంకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ఇశ్రేపు శంకర్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులుగా, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ఉంటూ ఎనలేని సేవలన%శీ%దించారని ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి కొనియాడారు.అనంతరం పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ మాట్లాడారు. ఇశ్రేపు శంకర్ పి ఆర్ టి యు( టి ఎస్) జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర గౌరవ బాధ్యులుగా ఉమ్మడి జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఎందరో విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఎడపల్లి మండలం జైతాపూర్, ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి గ్రామస్తుల మన్ననాలు పొందారు.ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం నీల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఆదివారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆయన ఎనలేని సేవలను అందించి రాష్ట్ర, జిల్లా, మండలలోని ప్రభుత్వ పాఠశాలల బాలబాలికల తల్లిదండ్రుల అభిమానాలను చురగున్నారని ఉపాధ్యాయులు కొనియాడారు. అనంతరం, రాష్ట్ర జిల్లా మండలాల ఆయ గ్రామాల ఉపాధ్యాయులు శంకర్ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపకరణం అందజేశారు. ఉద్యోగ విరమణ పొందిన శంకర్ దంపతులు సహ ఉపాధ్యాయులందరికీ జ్ఞాపకలను అందించారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కిసాన్ రెంజల్, ఎడపల్లి మండలాల పి ఆర్టిఎస్ అధ్యక్షులు సోమలింగం గౌడ్, సిహెచ్, సాయి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు కిషోర్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్, రాష్ట్ర నాయకులు అంజెల్లీ శంకర్, హన్మంతు, శంకర్ సాయిబాబా తామస్ ధనరాజ్ గంగాధర్ ఉదయ్ గంగరాజు కృష్ణ, ఎడపల్లి రెంజల్ బోధన్ సాలూర మండలాలలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో పాటు, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం

నాగిరెడ్డిపేట్, జూలై27 (ప్రజా జ్యోతి) ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆదివారం ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నాగిరెడ్డిపేట్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు దేవసాత్ రమేష్ తో పాటు కమిటీ సభ్యులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావట్ రాములు నాయక్ ను నాగిరెడ్డిపేట్ బంజారా సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. బంజారా జాతి అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతి భావాలను పెంపొందించి ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం మండల సంఘ సభ్యులు గణేష్,మోహన్,బాబు తదితరులు పాల్గొన్నారు.





## 'సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేశా'

(నిజామాబాదు ప్రజాజ్యోతి) ఎమ్మెల్యే గా ఉన్న 10 సంవత్సరాలలో పట్టణ సంఘం గల్లి సంఘాల అభివృద్ధికి నిధులు ఇచ్చి ఎంతో తోడ్పాటును అందించానని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గుర్తు చేశారు. నిజామాబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం, అనుబంధ సంస్థల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఇటీవలే జరిగిన సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయని తెలిపారు. విజయం సాధించిన ప్రతి సభ్యునికి అభినందనలు తెలిపి వారిని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త కూడా అంతకు మించి సంఘ అభివృద్ధికి, నగర అభివృద్ధికి కృషి చేయాలన్నారు.